క్లుప్తంగా

కాలువలో పూడికతీత పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న అధికారులు

జూలపల్లి: ఉపాధిహామీలో చేపట్టిన సాగునీటి కాలువల్లో పూడికతీత పనులను ఏపీడీ సత్య నారాయణ శుక్రవారం పరిశీలించారు. మండలంలోని కాచాపూర్‌లో వద్ద ఉన్న ఎస్సారెస్పీ 14ఆర్11 మైనర్ కాలువల్లో పూడికతీత పనుల వద్ద కూలీలతో మాట్లాడారు. రైతులకు ఉపయోగపడే సాగునీటి కాలువల్లో పూడిక లేకుండా పూర్తిస్థాయిలో తీసివేయాలని సూచించారు. ఏపీవో సదానందం, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం ఉన్నారు.

గ్రామసభలు



గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం పెద్దంపేట, ముస్త్యాల, సుందిళ్ల గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ సోషల్ ఆడిట్‌లో భాగంగా గ్రామసభలు నిర్వహించినట్లు ఎంపీడీవో శైలజారాణి పేర్కొన్నారు. గ్రామసభల్లో గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఏపీవో, ఈసీ మౌనిక, టీఏలు సుప్రియ, అఖిల, కార్యదర్శులు శ్యామ్‌ప్రసాద్, రమేశ్, ఆసియా, నజుమ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన



మాట్లాడుతున్న స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం

కాల్వశ్రీరాంపూర్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం సునీత కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం పేరెంట్స్, యువజన సంఘాలు, స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ఐదేళ్ల చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, 15ఏళ్ల వారు ఓపెన్ టెన్త్‌లో చేరే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, నిరక్షరాస్యులైన వారు ఉల్లాస్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎంపీపీఎస్ హెచ్‌ఎం రాజారాం, యువజనులు, స్థానిక నాయకులు, విద్యావంతులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

40రేకులు అపహరణ

మంథని: మంథని మండలం ఎక్లాస్‌పూర్ శివారులో డంపింగ్ యార్డు నిర్మాణం కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్డుకు సంబంధించి 40రేకులు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు సైట్ ఇన్‌చార్జి సుమంత్‌రెడ్డి తెలిపారు. రేకుల షెడ్డు గాలివానకు ఎగిరిపోగా పక్కన ఉన్నాయని, అవి రాత్రికి రాత్రే ఎత్తుకెళ్లారని, దాని విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

కనుల పండువగా మహా పడిపూజ

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో పంచలోహ విగ్రహ ప్రతిష్ఠాపన ద్వితీయ వార్షిక వేడుకల్లో భాగంగా గురువారం రాత్రి కేరళకు చెందిన శ్రీనివాస్ నంబూద్రి దూబే గురుస్వామితో పదునెట్టాంబడి పూజ కనుల పండువగా నిర్వహించారు. 18మెట్లకు ప్రత్యేక పూజలు చేశారు.

నేడు కన్నాలలో ఫార్మర్ రిజిస్ట్రీ

పాలకుర్తి: మండల పరిధిలోని కన్నాల గ్రామ పంచాయతీలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కీలకమైన ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించి నమోదు ప్రక్రియ ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయాధికారి తెలిపారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం, పశుపోషణ చేసే ఆసక్తి గల రైతులు వ్యవసాయశాఖ కార్యాలయంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

గోదావరి బ్రిడ్జి వద్ద మహిళను కాపాడిన పోలీసులు

గోదావరిఖని: ఆత్మహత్యాయత్నం కోసం శుక్రవారం రాత్రి గోదావరి నది బ్రిడ్జి వద్దకు వెళ్లిన ఓ మహిళను వన్‌టౌన్ పోలీసులు కాపాడారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ గృహిణి కుటుంబ సమస్యలతో ఎవరికీ చెప్పకుండా చిన్నపాపతో ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి విషయాన్ని సీఐ ఇంద్రసేనారెడ్డికి వివరించారు. దీంతో ఆమెతో సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ లొకేషన్ తెలుసుకుని అక్కడకు వెళ్లి పోలీసు వాహనంలో సురక్షితంగా తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సీఐకి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఓవర్‌లోడ్ కనిపించడం లేదా?







సుల్తానాబాద్: జిల్లాలో విస్తరించిన రాజీవ్ రహదారిపై ఓవర్‌లోడ్‌తో లారీలు వెళ్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోయాడు. ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రహదారులు దెబ్బతింటున్నాయని స్థానికులు అధికారులకు విన్నవిస్తున్నా ప్రయోజనం లేకుండా పోతోంది. ఇప్పటికైనా పోలీసులు, భూగర్భగనుల శాఖ అధికారులు ఓవర్‌లోడ్ లారీలను గుర్తించి సీజ్‌చేయాలని జిల్లావాసులు కోరుతున్నారు.

అభివృద్ధిలో ఆదర్శంగా మంథని నియోజకవర్గం

మంథని: రాష్ట్రంలోనే అభివృద్ధిలో మంథని నియోజక వర్గాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డికి అనుగుణంగా రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మంత్రి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారన్నారు. మంథని గాంధీచౌక్ వద్ద శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన మంత్రి పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, విద్యాసంస్థల స్థాపన, ఆరోగ్య సేవల మెరుగుదల, రైతుల సంక్షేమం కోసం ఆయన చేపట్టిన



మాట్లాడుతున్న లక్ష్మణ్‌కుమార్

కార్యక్రమాలు మంథనిని అభివృద్ధికి చిరునామాగా మార్చాయని ఆయన అన్నారు.

రీజియన్ సేఫ్టీ జీఎంగా మధుసూదన్

గోదావరిఖని: రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎంగా ఎస్.మధుసూదన్‌ను నియమిస్తూ యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సీఆర్‌పీ/పీఈఆర్/సీ/26 పేరున శుక్రవారం సర్క్యులర్ జారీ చేశారు. ఓసీపీ–3 ప్రాజెక్టు అధికారిగా పనిచేస్తున్న మధుసూదన్‌ను కార్పొరేట్ ఐఅండ్‌పీఎం జీఎంగా బదిలీ అయ్యారు. కార్పొరేట్ ఐఅండ్‌పీఎం హెచ్‌ఓడీగా వెంకటరమణను నియమించారు. కేటీకే ఓసీపీ–2లో ప్రాజెక్టు అధికారిగా పనిచేస్తున్న వెంకటరామారెడ్డిని హెచ్‌ఆర్‌డీ జీఎంగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికిన నేతలు

పెద్దపల్లిరూరల్: తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కవితకు పెద్దపల్లిలో శుక్రవారం జాగృతి నాయకులు, బీఆర్‌ఎస్ నేతలు స్వాగతం పలికారు. మంచిర్యాలలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న కవితకు పెద్దపల్లి మండలం పెద్దకల్వలలో నాయకులు కొమురయ్య, పోల్‌రాజు, అంజయ్య పుష్పగుచ్ఛం అందించారు. పెద్దపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి కవిత పూలమాల వేయగా దాసరి ఉష, శ్రీనివాస్, వేణుగోపాల్‌రావు కలిశారు.



పెద్దపల్లి: స్వాగతం పలుకుతున్న నాయకులు

అంబేడ్కర్ విగ్రహానికి నివాళి

గోదావరిఖని: మంచిర్యాలకు వెళ్తున్న ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం గోదావరిఖనిలో కొద్ది సేపు ఆగారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జాగృతి నాయకులు స్వాగతం పలికారు.

పాఠ్య పుస్తకాలు తీసుకెళ్లాలి

రామగుండం: పాఠశాలలు జూన్ 12న తెరిచేరోజు నుంచే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేయాలని, సంబంధిత పాఠశాల యాజమాన్యాలు మండల విద్యా వనరుల కేంద్రానికి వచ్చి పుస్తకాలు తీసుకెళ్లాలని రామగుండం ఎంఈవో జి.చంద్రయ్య సూచించారు. పాఠశాలల హెచ్‌ఎంలకు శుక్రవారం ఆయన పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. జూన్ 6వ తేదీ నుంచి గ్రామాలు, బస్తీలు, డివిజన్ల వారీగా నిర్వహించే బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం హాజరుకావాలని ఆదేశించారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రవేశాల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

ఎమ్మెల్సీ కవిత ఫ్లెక్సీలో కనిపించని కేటీఆర్ ఫొటో

గోదావరిఖని: మంచిర్యాలకు వెళ్తున్న జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత కొద్దిసేపు శుక్రజువారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ ఎదుట అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆగారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జాగృతి శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో కవిత, కేసీఆర్ ఫొటోలు మాత్రమే ఉండగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫొటో కనిపించలేదు. దీంతో పార్టీ శ్రేణులలో ప్రొటోకాల్ రగడ మొదలైంది. స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు కార్యక్రమానికి హాజరు కాలేదు.



ఫ్లెక్సీలో కనిపించని కేటీఆర్ ఫొటో

ఆసక్తి గల రైతులు నమోదు చేసుకోవాలి

ఎలిగేడు: జాతీయ సహజ వ్యవసాయ మిషన్(ఎన్‌ఎఫ్‌ఎన్‌ఎం) పథకం ద్వారా ఒక్కో రైతు ఒక ఎకరం ప్రకృతి వ్యవసాయం చేయడానికి ఎలిగేడు రెవెన్యూ గ్రామ పరిధిలోని ఎలిగేడు, లాలపల్లి, నారాయణపల్లి, లలితపల్లి గ్రామాల ఆసక్తి గల రైతులు రైతు వేదికలో తమ పేర్లు నమోదు చేసుకోవాలిన మండల వ్యవసాయ అధికారి ఎం.ఉమాపతి తెలిపారు. 2025 వానాకాలం పంట నుంచి ఇది ప్రారంభమవుతుందని, భూమి మట్టి నమూనా శాంపిల్ తీసుకరావాలని కోరారు.

ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు



యైటింక్లయిన్‌కాలనీ: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



జ్యోతినగర్: అన్నదానం చేస్తున్న మాజీ కార్పొరేటర్ కవితారెడ్డి, వెంకన్న, సాగర్‌రెడ్డి



సుల్తానాబాద్‌లో వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. శ్రీసంతోషి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, జక్కుల దామోదర్‌రావు, సాగంటి శంకర్, తిరుపతిరెడ్డి, చక్రపాణి, యాదగిరి తిరుపతి, రాములు, కేశవులు, రాజేశం, అవినాష్ పాల్గొన్నారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ సాయి సేవాసమితిలో మాజీ కార్పొరేటర్ కోలాని కవిత–వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముసిపట్ల విద్యాసాగర్‌రెడ్డి, కాంగ్రెస్ 3వ డివిజన్ అధ్యక్షుడు లంబు కిషన్‌రెడ్డి, 4వ డివిజన్ అధ్యక్షుడు బొడిగె భరత్‌గౌడ్, బయ్యపు అశోక్‌రెడ్డి, సమ్మిరెడ్డి, బుర్ర నరసయ్య గౌడ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్: పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం యాచకులకు, దివ్యాంగులకు, హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ దన్నాయక్ దామోదర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీశ్, పట్టణ అధ్యక్షుడు అబ్బయ్యగౌడ్, నాయకులు ప్రభాకర్, శ్రీనివాస్, రాజలింగం, తిరుపతి పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని జెండా వద్ద పార్టీ పట్టణ అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు.

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ వీర్లపల్లిలోని ఈశ్వరకృప వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు.

గోదావరిఖని: మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేశ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలో పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జనక్ ప్రసాద్ కేక్ కట్ చేశారు.

మంథని: మంథని ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. రక్తదానం శిబిరం నిర్వహించారు. మాతా శిశు ఆస్పత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. స్థానిక దత్తాత్రేయ దేవాలయంలో పూజలు చేశారు.

ముత్తారం: ముత్తారంలో మంత్రి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు.

రామగిరి: సెంటినరికాలనీ శ్రీపాదభవన్‌లో రక్తదాన శిబిరం, వాసవి పరమేశ్వరి మాత ఆలయంలో మొక్కలు నాటడం, ఆర్జీ–3 ఏరియాలోని వివిధ గనుల్లో, జీఎం కార్యాలయంలో కేక్ కట్ చేశారు.

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ అంబేడ్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

జూలపల్లి: స్థానిక అంబేడ్కర్ చౌక్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో, కాంగ్రెస్ కార్యాలయం, అంబేడ్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వేర్వేరుగా వేడుకలు నిర్వహించారు.

యైటింక్లయిన్‌కాలనీ: మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని ఐఎన్‌టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.

టోల్‌గేట్ ప్రాంగణంలో రక్తదాన శిబిరం

పాలకుర్తి: మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం బసంత్‌నగర్ టోల్‌ప్లాజా సమీపంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి, కేశోరాం సిమెంట్ కాంట్రాక్టు యూనియన్ మాజీ అధ్యక్షుడు సూర సమ్మయ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ రక్తదాన శిబిరంలో 44 మంది మంత్రి అభిమానులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో సూర సమ్మయ్య

పాఠ్య పుస్తకాల పంపిణీ

ఓదెల: మండలంలో 2025–26 సంవత్సరానికి సంబంధించిన పాఠ్యపుస్తకాలను ఎంఈవో ఎర్ర రమేశ్ శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ సీఐటీయూ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జెండా ఆవిష్కరించారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం, కార్మికుల పక్షాన నిలబడి నిరంతరం పోరాటాలు చేస్తున్న



జెండా ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

యూనియన్ సీఐటీయూ మాత్రమేనన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ కుమార్, వినయ్, వెంకన్న, సంపత్, రాంప్రసాద్, భూమయ్య, సారంగం, శ్రావణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా వినూత్న ప్రచారం చేపట్టారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రచారం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆటోలకు స్టిక్కర్లు అంటిస్తూ, గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఇదే పాఠశాలకు చెందిన వైద్య శ్రీవరుణ్ మండల టాపర్‌గా నిలిచాడు.



ఆటోకు స్టిక్కర్ అంటిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ గ్రామంలోని ప్రధాన రోడ్డుకు సమీపంలో గల విద్యుత్ స్తంభానికి ఆకులతో కూడిన తీగలు అల్లుకుంటున్నాయి. విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందని అన్నదాతలు వాపోయారు. అధికారులు స్పందించి తీగలను తొలగించాలని రైతులు కోరుతున్నారు.



వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

సులభ్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలి

గోదావరిఖని: సింగరేణి సంస్థలో పనిచేస్తున్న సులభ్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్జీ–2 జీఎం కార్యాలయం ఎదుట శుక్రవారం వారు నిరసన తెలిపారు. ఇంటర్నేషనల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏజెన్సీ ఆధ్వర్యంలో సింగరేణిలో పనిచేస్తున్న వీరికి సౌకర్యాలు కల్పించాలన్నారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.అశోక్ మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్ తక్షణమే చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని కోరారు. అనంతరం పర్సన్ డీజీఎంకు వినతిపత్రం అందజేశారు. నాయకులు మల్లయ్య, డి.బుచ్చమ్మ, స్వరూప, మల్లేశ్, సరోజన, రాజేశ్వరి, పద్మ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

సక్రమంగా విధులు నిర్వహించండి

రామగిరి: ఉద్యోగులు గైర్హాజరు శాతాన్ని తగ్గించుకుని సక్రమంగా విధులు నిర్వహించాలని ఆర్జీ–3, ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. 2024లో వంద పనిదినాలు, 2025 ఏప్రిల్ వరకు 50 పనిదినాలు పూర్తి చేయని వారికి శుక్రవారం సెంటినరికాలనీ సీఎస్‌సీవోఏ క్లబ్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆర్జీ–3, ఏపీఏలో సుమారు 282 మందిని గుర్తించగా 164 మంది కుటుంబ సభ్యులతో కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. ఉద్యోగుల గైర్హాజరు కారణంగా కుటుంబ సమస్యలతో పాటు సంస్థ ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగాలు పొంది పదోన్నతి సాధిస్తున్న ఉద్యోగులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య, అధికార సంఘాల ప్రతినిధులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, గ్రంథి శ్రీనివాస్, ఎస్‌వోటూ జీఎంలు ఎం.రాంమోహన్, బి.వి.సత్యనారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ అధికారి రమేశ్, మేనేజర్ జనార్దన్, డీవైపీఎం సునీల్ ప్రసాద్, సీనియర్ పీవో మతీన్ హుస్సేన్, ఏపీఏ సంక్షేమ అధికారి రవిచంద్ర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీఎం నాగేశ్వరరావు

బదిలీపై వెళ్తున్న అధికారికి ఆత్మీయ సన్మానం

రామగిరి: ఆర్జీ–3 ఏరియా 132 కె.వి.సబ్‌స్టేషన్ డీజీఎంగా విధులు నిర్వహించిన దూప్‌సింగ్ బదిలీపై మందమర్రి ఏరియా వర్క్‌షాప్‌కు వెళ్తున్న సందర్భంగా శుక్రవారం జీఎం కార్యాలయంలో ఆర్జీ–3, ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు, ఇతర అధికారులు సన్మానించారు. జీఎం మాట్లాడుతూ ఆర్జీ–3 ఏరియాలోని 132 కె.వి.సబ్‌స్టేషన్‌లో డీజీఎంగా విధులు నిర్వహించిన దూప్ సింగ్ సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్‌బాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఎస్‌వోటూ జీఎంలు ఎం.రాంమోహన్, బి.వి.సత్యనారాయణ, అధికారులు రాజారెడ్డి, ఐలయ్య, రాజేశ్వరి, షబ్బీరుద్దీన్, పి.డి.సుధాకర్, నాగేశ్వరరావు, సుధాకర్, సునీల్ ప్రసాద్ పాల్గొన్నారు.



సన్మానిస్తున్న జీఎం నాగేశ్వరరావు

గ్రామాల్లో పౌరహక్కుల దినోత్సవం



రామగుండం: ఎల్లంపల్లిలో అవగాహన సదస్సు



రామగిరి: అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ సుమన్

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఎల్లంపల్లిలోని ఎస్సీకాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. రవీందర్, నర్సయ్య, నాగమయ్య, లింగస్వామి, మోహన్‌రావు పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్‌లో తహసీల్దార్ యాకన్న పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఎంఈవో నరేంద్రచారి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి అంజయ్య, ఆర్ఐ చంద్రశేఖర్, కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి: మండలంలోని నాగెపల్లిలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో తహసీల్దార్ సుమన్, ఏఎస్సై ఈదునూరి స్వామి, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు బూడిద సమ్మయ్య, మేకల సురేశ్, కార్యదర్శి స్వప్న, జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్ పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లి ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ వాసంతి, ఇన్‌చార్జి ఎంపీడీవో వంశీకృష్ణ, ఏఎస్సై రహీం, కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఆర్ఐ భవానీప్రసాద్, ఏఎస్ఐ చంద్రమౌళి, సాంఘిక సంక్షేమశాఖ జేఏ సంతోష్, కార్యదర్శి మొయినోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.